జుమ'అహ్ రోజును పండుగ దినంగా నిర్ణయించాడు. కనుక జుమ'అహ్ రోజు స్నానం చేయండి, సాధ్యం అయితే సువాసన పులుముకోండి. తప్పకుండా మిస్వాక్ చేసుకోండి." (మాలిక్, ఇబ్నె మాజహ్).

١٣٩٩ - [ ١٩ ] ( لم تتم دراسته ) (٤٤٠/١)

وَهُوَ عَنِ ابْنِ عَبَّاسٍ مُتَّصِلًا .

1399. (19) [1/440-అపరిశోధితం]

పై 'హదీసు' ఇబ్నె'అబ్బాస్ ద్వారా కూడా ఉల్లేఖించబడింది.

١٤٠٠ - [ ٢٠ ] ( حسن ) (٤٤٠/١)

وَعَنِ الْبَرَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "حَقًّا عَلَى الْمُسْلِمِيْنَ أَنْ يَّغْتَسِلُوْا يَوْمَ الْجُمُعَةِ وَلْيَمَسَّ أَحَدُهُمْ مِنْ طِيْبِ أَهْلِهِ فَإِنْ لَمْ يَجِدْ فَالْمَاءُ لَهُ طِيْبٌ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هٰذَا حَدِيْثٌ حَسَنٌ.

1400. (20) [1/440-ప్రామాణికం]

బరా' (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముస్లిములు జుమ'అహ్ రోజు స్నానం చేయడం తప్పని సరి, ఇంట్లో పరిమళం ఉంటే పులుముకోవాలి. ఒకవేళ సువాసన ద్రవ్యాలు లేకపోతే, నీళ్ళే పరిమళంగా ఉంటుంది. అంటే స్నానం చేసి పరిశుభ్రంగా ఉండటం సువాసనకు బదులుగా పనికి వస్తుంది." (తిర్మిజి' / ప్రామాణికం)

=====

## ٤٥ - بَابُ الْخُطْبَةِ وَالصَّلَاةِ الْجُمُعَةِ

## 45. జుమా'అహ్ ఉపన్యాసం ('ఖు'త్బ), జుమా'అహ్ నమా'జు

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٤٠١ - [ ١ ] ( صحيح ) (٤٤١/١)

عَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيْ الْجُمُعَةَ حِيْنَ تَمِيْلُ الشَّمْسُ. رَوَاهُ الْبُخَارِيُّ.

1401. (1) [1/441-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) సూర్యుడు వాలిన తర్వాత జుమ'అహ్ నమా'జు చదివేవారు.[378] (బు'ఖారీ)

378) వివరణ-1401: జుము'అహ్ సమయం సూర్యుడు వాలిన తర్వాత ప్రారంభం అవుతుంది. వస్తువుకు

వస్తారు. వారికి ఇదే దక్కుతుంది. వారికి జుమ'అహ్ పుణ్యం లభించదు. వారు చేసిన చెడుచేష్టల పాపం వారిపైనే పడు తుంది. 2 వ రకంవారు దు'ఆ కోసం వస్తారు. వారు దు'ఆ చేస్తారు. అల్లాహ్‌ను అర్థిస్తారు. అయితే ఇవ్వడం, ఇవ్వక పోవటం అల్లాహ్ ఇష్టం. 3వ రకానికి చెందిన వారు శ్రద్ధగా ఖుత్బా వినడానికి, నమా'జు చదవడానికి వస్తారు. వీరు మెడలపై నుండి గెంత కుండా, ఎవరికీ హాని కలిగించకుండా ఉంటే, ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ 'అహ్ వరకు జరిగే పాపాలకు పరిహారం అయిపోతుంది. అంటే ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు జరిగే పాపాలు క్షమించ బడతాయి. ఇంకా మూడు రోజుల పాపాలు అధికంగా క్షమించ బడతాయి. ఇలా ఎందుకు జరుగుతుందంటే అల్లాహ్ " ఎవడు ఒక సత్కార్యం చేస్తాడో, అతనికి దానికి పదిరెట్లు ప్రతిఫలం ఉంటుంది.." (అల్-అన్'ఆమ్, **6:160**) (అబూ దావూద్)

١٣٩٧ - [ ١٧ ] ( ضعيف ) (٤٤٠/١)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَكَلَّمَ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَامُ يَخْطُبُ فَهُوَ كَمَثَلِ الْحِمَارِ يَحْمِلُ أَسْفَارًا. وَالَّذِيْ يَقُوْلُ لَهُ أَنْصِتْ لَيْسَ لَهُ جُمُعَةٌ". رَوَاهُ أَحْمَدُ.

1397. (17) [1/440-బలహీనం]

ఇబ్నె'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ ఖుత్బా సమయంలో ఇతరులతో మాట్లాడిన వ్యక్తి, చాలా పుస్తకాలు మోస్తున్న గాడిదవంటి వాడు. ఇంకా తన ప్రక్కవాణ్ణి నిశ్శబ్దంగా ఉండు అని చెప్పినవాని జుమ'హ్ స్వీకరించబడదు."[377](అ'హ్మద్)

١٣٩٨ - [ ١٨ ] ( صحيح ) (٤٤٠/١)

وَعَنْ عُبَيْدِ بْنِ السَّبَّاقِ مُرْسَلًا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ جُمُعَةٍ مِّنَ الْجُمَعِ: " يَا مَعْشَرَ الْمُسْلِمِيْنَ إِنَّ هٰذَا يَوْمٌ جَعَلَهُ اللهُ عِيْدًا فَاغْتَسِلُوْا وَمَنْ كَانَ عِنْدَهُ طِيْبٌ فَلَا يَضُرُّهُ أَنْ يَّمَسَّ مِنْهُ وَعَلَيْكُمْ بِالسِّوَاكِ". رَوَاهُ مَالِكٌ وَرَوَاهُ ابْنُ مَاجَهُ عَنْهُ .

1398. (18) [1/440-దృఢం]

'ఉబైద్ బిన్ సబ్బాఖ్ (ర) కథనం: ప్రవక్త (స) జుము'అహ్ లో ఇలాఆదేశించారు:"ఓముస్లిములారా!అల్లాహ్

377) వివరణ-1397: అంటే 'ఖు'త్బా సమయంలో మాట్లాడటం మంచిది కాదు. దానివల్ల వారికి పుణ్యం లభించదు.

١٤٠٢ - [ ٢ ] ( متفق عليه ) (٤٤١/١)

وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: مَا كُنَّا نُقِيْلُ وَلَا نَتَغَدَّى إِلَّا بَعْدَ الْجُمُعَةِ

1402. (2) సహల్ బిన్ స'అద్ (ర) కథనం: మేము జుము'అహ్ నమా'జు చదివిన తర్వాత భోజనం చేసే వాళ్ళం. (బు'ఖారీ)

١٤٠٣ - [ ٣ ] ( صحيح ) (٤٤١/١)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا اشْتَدَّ الْبَرْدُ بَكَّرَ بِالصَّلَاةِ وَإِذَا اشْتَدَّ الْحَرُّأَبْرَدَ بِالصَّلَاةِ.يَعْنِيْ الْجُمُعَةِ. رَوَاهُ الْبُخَارِيُّ .

1403. (3) [1/441-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) తీవ్ర చలికాలంలో జుమ'అహ్ నమా'జును త్వరగా, తీవ్ర ఎండా కాలంలో ఆలస్యంచేసి చదివేవారు. (బు'ఖారీ)

١٤٠٤ - [ ٤ ] ( صحيح ) (٤٤١/١)

وَعَنِ السَّائِبِ بْنِ يَزِيْدَ قَالَ: كَانَ النِّدَاءُ يَوْمَ الْجُمُعَةِ أَوَّلُهُ إِذَا جَلَسَ الْإِمَامُ عَلَى الْمِنْبَرِ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَأَبِيْ بَكْرٍ وَعُمَرَ فَلَمَّا كَانَ عُثْمَانُ وَكَثُرَ النَّاسُ زَادَ النِّدَاءَ الثَّانِيْ عَلَى الزَّوْرَاءِ. رَوَاهُ الْبُخَارِيُّ .

1404. (4) [1/441-దృఢం]

సాయిబ్ బిన్ య'జీద్ (ర) కథనం: జుమ'అహ్ రోజు మొదటి అజా'న్ ఇమాము 'ఖు'త్బా ఇవ్వడానికి మెంబరుపై కూర్చున్న తర్వాత అయ్యేది. ప్రవక్త (స), అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) కాలాల్లోఇలాగే కొనసాగింది. అయితే 'ఉస్మాన్ (ర) 'ఖలీఫహ్ అయిన తర్వాత ప్రజల సంఖ్య కూడా పెరిగింది. 'ఉస్మాన్ (ర) 'జురాఅ' ప్రాంతంలో మూడవ అజా'న్‌ను అధికం చేశారు. [379] (బు'ఖారీ)

١٤٠٥ - [ ٥ ] ( صحيح ) (٤٤١/١)

وعَنْ جابر بن سمرة قَالَ: كانت للنبي صلى الله عليه وسلم خطبتان يجلس بينهما يقرأ القرآن ويذكر الناس فكانت صلاته قصدا وخطبته قصدا. رواه مسلم.

1405. (5) [1/441-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స), జుమ'అహ్ రోజు రెండు 'ఖు'త్బాలు ఇచ్చేవారు. ప్రవక్త (స) రెండు 'ఖు'త్బాల మధ్య కూర్చునే వారు. ఈ 'ఖు'త్బాల్లో ఖుర్ఆన్ పఠనం, హితబోధ చేసేవారు. ప్రవక్త (స) 'ఖు'త్బా, నమా'జు మధ్యస్థంగా ఉండేవి. (ముస్లిమ్)

-----

## జుమ'అహ్ ఉపన్యాసం ('ఖు'త్బహ్)

ఖుత్బహ్ ఖితాబ్ నుండి వచ్చింది, దాని అర్థం ఎదుటి వానితో మాట్లాడటం, వివరించటం. ముఫ్రదాతుల్ ఖుర్ఆన్ లో ఇలా ఉంది.

అల్ ఖత్బు, వల్ ముఖాతబతు, వత్తఖాతుబు, వల్ మురాజఅతు అంటే పరస్పరం మాట్లాడుకోవడం, చర్చించు కోవడం, ప్రశ్నోత్తరాలు ఇచ్చుకోవడం అని

సమాన మైన నీడ వరకు ఉంటుంది. "జుహ్ర్‌ను శీతాకాలంలో త్వరగా చదవాలి. వేసవిలో ఆలస్యం చేసి చదవాలి. ఒకవేళ జుమ'అహ్ దొరక్కపోతే దానికి బదులు "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి. జుమ'అహ్ నమా'జుకు ముందు 'ఖు'త్బా ఇవ్వడం తప్పనిసరి. 'ఖు'త్బా లేకుండా జుమ'అహ్ సరికాదు. ప్రవక్త (స) జుమ 'అహ్ నమా'జుకు ముందు రెండు 'ఖు'త్బాలు ఇచ్చేవారు.

379) వివరణ-1404: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స), అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) కాలాల్లోఒకే అజా'న్

ఉండేదని తెలిసింది. ఈ అజా'న్ ఇమామ్ మెంబర్‌పై కూర్చున్న తరువాత ఇవ్వబడేది. ఈ అజా'న్ గురించే ఖుర్ఆన్‌లోఇలా ఆదేశించడం జరిగింది: "ఓ విశ్వాసులారా! శుక్రవారం (జుము'అహ్) రోజు నమా'జ్ కొరకు పిలుపు ఇవ్వబడినప్పుడు, మీరు మీ వ్యాపారాలను విడిచి అల్లాహ్ స్మరణ వైపునకు పరుగెత్తండి. మీరు తెలుసుకో గలిగితే, ఇది మీకు ఎంతో ఉత్తమమైనది!" (అల్ జుము'అహ్, **62:9**)

ఇమామ్ మెంబరుపై కూర్చున్న తరువాత ఇవ్వబడే మొదటి అజా'న్. తక్‌బీర్ రెండవ అజా'న్. 'ఉస్మాన్ (ర) అధికం చేసింది (మూడవ) అజా'న్. ఇది తప్పనిసరి కాదు. మొదటి అజా'న్ తప్పనిసరి. ఈ మూడవది, అంటే 'ఖు'త్బహ్ కంటే ముందు ఇచ్చేది. ఇది అవగానే ప్రాపంచిక వ్యవహారాలను వదలి జుమ'అహ్ నమా'జుకు త్వరగా వెళ్ళాలి.

'జురాఅ' అనేది ఒక ప్రదేశం పేరు. మస్జిద్‌కు కొంత దూరంలో ఉండేది. దీని ద్వారా మొదటి అజా'న్ మస్జిద్ వెలుపల ఇవ్వాలి. ప్రజలందరూ వినడానికి వీలుగా ఉంటుంది.

అర్థం. ఇంకా దీనికి హితబోధ చేయడం, బోధించడం అని కూడా అర్థాలు ఉన్నాయి. అదేవిధంగా అమ్మాయి ఇంటికి పెళ్ళిసందేశం పంపటం అనికూడా అర్థం వస్తుంది.

మజమఉల్ బిహార్ 353వ పేజీలో ఖుత్బతు బిజ్జమ్ ఫహువ ఖాతిబున్ వ ఖతీబున్, 'ఖు'త్బహ్ అంటే ఉపన్యాసం, ప్రసంగం, వినిపించడం, మాట్లాడటం, వివరించటం, సాధార ణంగా అమినల్ మఆషిరి వల్ ముఖాతబి, అంటే నువ్వు ఉపన్యాసకుడివా, ప్రజల్లో ప్రసంగం చేసేవాడివా అని అంటారు.

'హదీసు'లో ఇలా ఉంది, ఫమాకాన మిన్ ఖుత్బతిహిమా మిన్ ఖుత్బతిన్ ఇల్లా నఫఅ. అంటే అబూ బకర్ (ర) మరియు 'ఉమర్ (ర) ప్రవక్త(స) మరణానంతరం ఇచ్చిన ఖుత్బా వల్ల లాభమే లాభం కలిగింది. ఒక 'హదీసు'లో ప్రవక్త (స) ప్రవచనం, ప్రజలందరి తరఫున నేను ఉపన్యాసకుడిగా ఉంటాను, అప్పుడు ప్రజలందరూ నిశ్శబ్దంగా ఉంటారు. మరో 'హదీసు'లో ప్రవక్త(స) మెంబరుపై నిలబడి ప్రసం గించారు. అదేవిధంగా ప్రవక్త (స) ష'అబాన్ చివరి రోజు ప్రసంగించారు. అదేవిధంగా ఆయన ప్రవక్తలందరి ఉపన్యాసకులు. అదేవిధంగా అన్సారుల తరఫున వారి నాయకుడు, బోధకుడు నిలబడ్డాడు మొదలైనవి.

ముంజిద్ లో ఇలా ఉంది, "ఖుత్బా అంటే హితబోధ చేయడం, హితోపదేశం చేయటం, మెంబరుపై నిలబడి ప్రజలను ఉద్దేశించి ఖుత్బా ఇవ్వటం. ఏదైతేనేం ఖుత్బా అంటే బోధించటం, అంటే పితబోధ చేయటం, వాటిద్వారా వినే వారి హృదయాలను సున్నితం చేయటం, ఇమామ్ రాగిబ్ బిన్ హుసైన్ ముఫ్రదాతుల్ ఖుర్ఆన్ లో ఇలా పేర్కొన్నారు, మంచి మాటలు తెలియపరచటం, మంచిని ఆదేశించటం, చెడును నిర్మూలించటం, ప్రజలకు అల్లాహ్(త) ఆదేశాలను, ప్రవక్త (స) ఉపదేశాలను వినిపించటం. అల్లాహ్ ఆదేశం: "ఆయన ఈ విధంగా మీకు హితబోధ చేస్తున్నాడు, బహుశా మీరు హితబోధ గ్రహిస్తారని." (అన్ నహ్ల్, **16:90**) అంటే దైవభీతికి సంబంధించిన విషయాలు బోధించటం. అల్లాహ్ ఆదేశం: "మీ ప్రభువు తరఫు నుండి, మీ వద్దకు హితబోధ వచ్చింది." (యూనుస్, **10:57**) హితబోధ వినేవారి భాషలో చేస్తేనే ఫలితం ఉంటుంది. పరాయి భాషలో ఇస్తే వినేవారికి ఎటువంటి లాభమూ కలుగదు. ఖుత్బా అసలు ఉద్దేశ్యం ఫలించదు. ఇంగ్లీషు తెలియని వారి ముందు ఇంగ్లీషులో మాట్లాడితే, అరబీ రానివారి ముందు అరబీలో మాట్లాడటం, అంధుడిని నుయ్యినుండి కాపాడటానికి ఇయ్యాక వల్ బీర్ అనటంవల్ల ఏం లాభం? అతనికి అర్థంకాక నూతిలోపడి చనిపోతాడు. ఇయ్యాక వల్ బీర్ అనేవాడికి పుణ్యానికి బదులు పాపం చుట్టుకుంటుంది. అతని భాషలో అతనికి చెప్పిఉంటే అతనికి పుణ్యం లభించేది.

అదేవిధంగా ఇమామ్ మెంబరుపై నిలబడి అరబ్బీలో 'ఖు'త్బా ఇస్తే అరబ్బీ తెలియని వారికి ఎటువంటి లాభమూ చేకూరదు. ఖాళీ చేతులతో వచ్చినట్టు వెళతారు. 'ఖు'త్బా అంటే హితోపదేశం, ఉపదేశం, ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడాలి. ప్రజల సమస్యలను అర్థంచేసుకొని అప్రమత్తం అవుతారు. అందువల్లే ప్రవక్త (స) ప్రతి జుమ'అహ్ 'ఖు'త్బాలో అత్యవసర విషయాలు బోధించేవారు.

'స'హీ'హ్ ముస్లిమ్ లో ఇలా ఉంది, "ప్రవక్త (స) 'ఖు'త్బాలో అల్లాహ్(త) అనుగ్రహాలను వివరించేవారు. ప్రజలకు ఖుర్ఆన్‌ను వివరంగా బోధించేవారు. అందు వల్లే అల్లాహ్(త) ప్రతి జాతిలో, వారి భాషలోనే ప్రవక్త లను పంపాడు. వారు స్పష్టంగా అర్థం చేసుకోవాలని.

అల్లాహ్ ఆదేశం: "మేము ప్రతి ప్రవక్తను అతని జాతివారి భాషతోనే పంపాము. అతను వారికి (మా ఆదేశాలను) స్పష్టంగా బోధించటానికి." (ఇబ్రాహీం, **14:04**)

ఖాజీ బై'దావీ ఈ వాక్యపు వ్యాఖ్యానంలో ఇలా పేర్కొన్నారు: 'అంటే ప్రజలు ప్రవక్తల ఉపదేశాలను అర్థం చేసుకొని, ఇతరులకు వాటిని గురించి తెలియజేయడానికి 'ఖు'త్బహ్ చాలా అవసరం. ఒకవేళ వారి భాషలో చెప్పక పోతే ఏం లాభం?

ఫిఖహ్ హనఫీ పుస్తకం మబ్సూత్ లో ఇలా ఉంది, వల్ ఖుత్బతు కుల్లుహ్ వ అజున్ వ అమ్రున్ బి మఅరూఫిన్, ఖుత్బా అంటే బోధించటం, హితబోధ చేయటం,మంచిని ఆదేశించటం,చెడును వారించటం.

దుర్రెముఖ్తార్ లో ఇలా ఉంది,'ఖు'త్బాహ్ ప్రజలకు శిక్షణ ఇవ్వటానికి నిర్దేశించబడింది. చెప్పేవారు

వినేవారి భాషలో చెబితేనే వారికి అర్థమవుతుంది. సమయం, సందర్భం చూసి ఉపదేశించాలి. హితబోధ చేయాలి. దుర్రెముఖ్తార్ లో ఇలా ఉంది, ఇమామ్ మరియు ఖతీబ్ రమ'దాన్ చివరి జుమ'అహ్ 'ఖు'త్బాలో సదఖహ్ ఫిత్ర్ గురించి వివరించాలి. ఇది చాలా అవసరం. ఖుత్బా అసలు ఉద్దేశం బోధించటం, విద్య నేర్పించటం. దీన్ని బట్టి, 'ఖు'త్బాయె జుమ'అహ్, 'ఈదైన్ సందర్భాల్లో ప్రతి భాషలో చేయవచ్చు. ప్రజలు ఏభాషలో మాట్లాడితే, ఆభాషలో 'ఖు'త్బాహ్ ఇవ్వాలి.

ప్రఖ్యాత 'హదీసు' వేత్తలు షమ్సుల్ 'హఖ్ అబూ దావూద్ వివరణలో ఇలా పేర్కొన్నారు: 'హదీసు'లో ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బాలో ప్రజలకు హితబోధ చేసేవారని ఉంది. దీన్నిబట్టి ఉపదేశించటం, హితబోధ చేయటం 'ఖు'త్బాహ్ ప్రధాన ఉద్దేశ్యం అని తెలిసింది. ప్రవక్త (స) 'ఖు'త్బాహ్‌లో అనుచరులకు ఇస్లామ్ విధులను, ఆదేశాలను గురించి హితబోధ చేసేవారు. దేన్ని గురించి ఆదేశించాలన్నా, వారించాలన్నా 'ఖు'త్బాహ్‌లో తెలిపేవారు. ఉదాహరణకు, ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇస్తున్నప్పుడు ఒకవ్యక్తి మస్జిద్‌లోకి వచ్చాడు. ప్రవక్త (స) అతన్ని రెండు రకాతులు నమా'జు చదివి కూర్చోమని చెప్పారు. అదేవిధంగా మెడలపైనుండి గెంతరాదని వారించారు. 'ఖ'తీబ్ తన 'ఖు'త్బాలో ఖుర్ఆన్ పఠించి వివరించాలి. మంచిని ఆదేశించాలి. చెడు నుండి వారించాలి. అత్యవసర విషయాలను ప్రజలకు తెలియ జేయాలి.

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ప్రవక్తలను జాతుల వద్దకు వారిభాషలోనే పంపాడు. వారు ఆదేశాలను వివరించి చెప్పాలని." తఫ్సీర్ జామిఉల్ బయాన్ లో ఈ వాక్యాన్ని గురించి వివరిస్తూ ద'అవాదేశాలను స్పష్టంగా వివరించాలని,దానివల్ల ప్రజలు సరిగ్గా అర్థం చేసుకుంటారని, ప్రవక్త(స) మానవులందరివైపు ప్రవక్తగా చేసి పంపబడినా, పంపబడిన జాతిభాషలోనే వివరించడం ఉత్తమం. దానివల్ల వారు దాన్ని అర్థంచేసుకొని ఇతరులకు దాని అనువాదాన్ని తెలియజేస్తారు.

'ఖ'తీబ్ తన 'ఖు'త్బాహ్‌లో ఖుర్ఆన్ పఠించి, దాని అర్థాన్ని, అనువాదాన్ని, వివరణను ప్రజలకు వారిభాషలోనే తెలియజేయాలి. లేకపోతే 'ఖు'త్బా అసలు ఉద్దేశం కోల్పోతుంది.

పై వాక్యాల ద్వారా జుమ'అహ్ మొదలైన ఖుత్బాల్లో వినేవారి భాషలోనే మాట్లాడాలి.నిహాయహ్ లో ఇలా ఉంది, ప్రవక్త (స) 'ఖు'త్బాహ్‌లో హితబోధ చేసేవారు. ఉపదేశించే వారు. ఆదేశించేవారు, వారించేవారు. ఒకవేళ సైన్యం పంప వలసి ఉంటే పేర్లు వ్రాసు కుంటారు. ఏదైనా చెప్పాలను కుంటే చెప్పి పంపుతారు. 'హజ్జతుల్ విదా సందర్భంగా "ఇక్కడ ఉన్నవారు ఇక్కడ లేని వారికి నా సందేశాన్ని అందజేయండి" అని ఆదేశించారు.

ఏది ఏమైనా ఖుర్ఆన్, 'హదీసు'లు, ధార్మిక పండి తుల అభిప్రాయాల ప్రకారం జుమ'అహ్ 'ఖు'త్బాహ్ ఏభాషలోనైనా ఇవ్వవచ్చని స్పష్టంగా తెలిసింది.

సోదరులారా! ప్రస్తుత కాలంలో షిర్క్, నాస్తికత్వం, అన్ని వైపులా వ్యాపించి ఉన్నాయి. ప్రజలు అజ్ఞానం వల్ల ఇస్లామ్‌కు దూరమవుతున్నారు. నమా'జ్, రో'జహ్, 'జకాత్, 'హజ్‌లకు వారిలో ఉత్సాహం సన్నగిల్లుతుంది. అతికష్టంగా వీలయితే జుమ'అహ్, 'ఈదైన్‌లో పాల్గొంటున్నారు. కాని అరబ్బీలో 'ఖు'త్బా ఇస్తే ఎలా వెళ్ళారో అలా తిరిగి వస్తారు. 'ఖ'తీబ్ ధర్మాధర్మాలను గురించి, విధులను గురించి, ప్రతిఫలం, శిక్షలగురించి ఏం ఆదేశించారు అనేది వారికి ఏమాత్రం తెలియదు. ఇటువంటి సభల్లో వారి భాషల్లో ఏదైనా హిత బోధచేస్తే తప్పకుండా వారి హృదయాల్లో దైవభీతి జనిస్తుంది. ఖుర్ఆన్, 'హదీసు'ల విషయాలు వారి చెవిలో పడతాయి. వారిపై ప్రభావం చూపుతాయి. జుమ'అహ్‌లో గాని, 'ఈదైన్‌లలో గాని ప్రస్తుత సమస్యలను గురించి చర్చిస్తే, వివరిస్తే, వాటి పరిష్కారం తెలిపితే ప్రజలకు లాభం కలుగుతుంది. ఇదంతా వారి భాషలోనే జరగాలి.

١٤٠٦ - [ ٦ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ عَمَّارَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِنَّ طُوْلَ صَلَاةِ الرَّجُلِ وَقِصَرَ خُطْبَتِهِ مَئِنَّةٌ مِنْ فِقْهِهِ فَأَطِيْلُوْا الصَّلَاةَ وَاقْصُرُوْا الْخُطْبَةَ وَإِنَّ مِنَ الْبَيَانِ سِحْرًا". رَوَاهُ مُسْلِمٌ.

1406. (6) [1/442-దృఢం]

'అమ్మార్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "మనిషి నమా'జు దీర్ఘంగా

చదవటం, 'ఖు'త్బాహ్ సంక్షిప్తంగా ఇవ్వడం అతడు వివేకవంతుడని సూచిస్తుంది. కనుక నమా'జు దీర్ఘంగా చదవండి. 'ఖు'త్బాహ్‌ను సంక్షిప్తంగా ఇవ్వండి. కొన్ని ప్రసంగాలు మాంత్రిక ప్రభావం చూపుతాయి."[380] (ముస్లిమ్)

١٤٠٧ - [ ٧ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ جَابِرٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا خَطَبَ احْمَرَّتْ عَيْنَاهُ وَعَلَا صَوْتُهُ وَاشْتَدَّ غَضَبُهُ حَتَّى كَأَنَّهُ مُنْذِرُ جَيْشٍ يَقُوْلُ: "صَبَّحَكُمْ وَمَسَّاكُمْ". وَيَقُوْلُ: "بُعِثْتُ أَنَا وَالسَّاعَةُ كَهَاتَيْنِ". وَيَقْرِنُ بَيْنَ أُصْبَعَيْهِ السَّبَابَةِ وَالْوُسْطَى. رَوَاهُ مُسْلِمٌ.

1407. (7) [1/442-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇచ్చినపుడు, ఆయన కళ్ళు ఎర్రబడేవి. గొంతు కూడా బిగ్గరగా అయ్యేది. ఆగ్రహం కూడా అధికం అయ్యేది. శత్రు సైన్యాల నుండి హెచ్చరించినట్టుగా ఉండేది. అంటే ప్రవక్త (స) 'ఉదయం మరియు సాయంత్రం మీపై దాడిచేసి మిమ్మల్ని దోచుకునే శత్రుసైన్యాల నుండి రక్షించుకోండి' అని హెచ్చరించే వారు. ఇంకా నేనూ మరియు పునరుత్థానం ఒకేసారి పంపబడ్డాము అని చెప్పి మధ్యవేలు మరియు చూపుడు వేలు చూపించే వారు.[381] (ముస్లిమ్)

١٤٠٨ - [ ٨ ] ( متفق عليه ) (٤٤٢/١)

وَعَنْ يَعْلَى بْنَ أُمَيَّةَ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقْرَأُ عَلَى الْمِنْبَرِ: (وَنَادَوْا يَا مَالِكُ لِيَقْضِ عَلَيْنَا رَبُّكَ؛٤٣: ٧٧)

1408. (8) [1/442-ఏకీభవితం]

య'అలా బిన్ 'ఉమయ్య (ర) కథనం: ప్రవక్త (స) మెంబరుపై ఇలా పలుకుతూ ఉండటం విన్నాను, "వ నాదవ్ యా మాలికు లియఖ్'ది అలైనా రబ్బుక," అంటే నరక వాసులు నరకంలో మాలిక్ అనే దైవదూతను పిలుస్తూ - "ఓ నరక పాలకుడా(మాలిక్)! నీ ప్రభువును మమ్మల్ని అంతంటేయమను," అని మొరపెట్టు కుంటారు.[382] (బు'ఖారీ, ముస్లిమ్)

١٤٠٩ - [ ٩ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ أُمِّ هِشَامٍ بِنْتِ حَارِثَةَ بْنِ النُّعْمَانَ قَالَتْ: مَاأَخَذْتُ (ق. وَالْقُرْآنِ الْمَجِيْدِ-٥٠) إِلَّا عَنْ لِسَانِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَقْرَؤُهَا كُلَّ جُمُعَةٍ عَلَى الْمِنْبَرِ إِذَا خَطَبَ النَّاسَ . رَوَاهُ مُسْلِمٌ .

1409. (9) [1/442-దృఢం]

ఉమ్మె హిషామ్ బిన్‌తె 'హారిసహ్ (ర) కథనం: "ప్రవక్త (స) నోటి ద్వారా నేను సూరహ్ ఖాఫ్(50)ను కంఠస్తం చేసు కున్నాను. ప్రవక్త (స) ప్రతి జుమ'అహ్ లో ఈ సూరహ్‌ను పఠించే వారు. ప్రతివారం విని ఈ సూరహ్‌ను జ్ఞాపకం చేసుకున్నాను." (ముస్లిమ్)

١٤١٠ - [ ١٠ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ عَمْرِو بْنِ حُرَيْثٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم خَطَبَ وَعَلَيْهِ عَمَامَةٌ سَوْدَاءُ قَدْ أَرْخَى طَرَفَيْهَا بَيْنَ كَتِفَيْهِ يَوْمَ الْجُمُعَةِ. رَوَاهُ مُسْلِمٌ .

1410. (10) [1/442-దృఢం]

'అమ్ర్ బిన్ 'హురైస్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ రోజు 'ఖు'త్బా ఇచ్చినపుడు ఆయన తలపై నల్లని అమామ ఉండేది. దాని రెండు చివరలు రెండు భుజాల మధ్య ప్రేలాడుతూ ఉండేవి.[383] (ముస్లిమ్)

---

380) వివరణ-1406: ఎందుకంటే నమా'జులో అల్లాహ్ సంభాషిస్తాడు.అందువల్ల నమా'జును దీర్ఘంగా చదవాలి. అయితే ఇది ఒంటరిగా చదివినపుడు ఒకవేళ ఇమామ్ అయితే సంక్షిప్తంగా చదివించడం మంచిది. ఇతర 'ఖు'త్బాల కన్నా జుమ'అహ్ 'ఖు'త్బా సంక్షిప్తంగా ఉండాలి. ఒకవేళ 'ఖు'త్బాహ్ సరిగ్గా ఇస్తే, అది ప్రజల హృదయాల్లో మాంత్రిక ప్రభావం చూపుతుంది.

381) వివరణ-1407: అంటే 'ఖు'త్బాలో గాంభీర్యంతో, బిగ్గరగా, ప్రభావపూరితమైన పద్ధతిలో హితబోధ చేసేవారు. ప్రజలు ఏమరుపాటునుండి మేల్కొనాలని. ప్రవక్త (స) తరువాత పునరుత్తానం రాబోతుంది అంటే చూపుడు ప్రేలు, మధ్యవేలు ఉన్నట్టు. అందువల్ల మనం అప్రమత్తంగా ఉండాలి.

382) వివరణ-1408: 'ఖు'త్బాహ్‌లో శుభవార్తలు, హెచ్చరికలు, ఉపదేశాలు ఉండాలి. ప్రవక్త (స) ఇందులో ఖుర్ఆన్ ఆయతులు చదివి ప్రజలకు వివరించేవారు. నరక సన్నివేశాలను పేర్కొని ప్రజలను హెచ్చరించే వారు. నరక వాసులు నరకబాధ భరించ లేక మమ్మల్ని చంపివేయండని నరకదూతల ముందు విలవిల లాడు తాడు. దానికి నరక అధికారి, "ఇన్నకుమ్ మాకిసూన్" - 'మీరు శాశ్వతంగా ఇక్కడే ఉంటారు' అని అంటాడు.

383) వివరణ-1410: నమా'జు మరియు 'ఖు'త్బా సమయంలో మంచి దుస్తులు ధరించటం అభిలషణీయం.

١٤١١ - [ ١١ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَهُوَ يَخْطُبُ: "إِذَا جَاءَ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَام يَخْطُبُ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ وَلْيَتَجَوَّزْ فِيْهِمَا". رَوَاهُ مُسْلِمٌ .

1411. (11) [1/442-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బాలో, "మీలోఎవరైనా జుమ'అహ్ రోజు ఇమాము 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు వస్తే, తేలిగ్గా రెండు రకా'తులు చదివి కూర్చోవాలి." [384] (ముస్లిమ్)

١٤١٢ - [ ١٢ ] ( متفق عليه ) (٤٤٣/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: مَنْ أَدْرَكَ رَكْعَةً مِّنَ الصَّلَاةِ مَعَ الْإِمَامِ فَقَدْ أَدْرَكَ الصَّلَاةَ".

1412. (12) [1/443-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాముతో కలసి ఒక్క రకా'తు లభిస్తే మొత్తం నమా'జు లభించి నట్లే." [385] (బు'ఖారీ, ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

١٤١٣ - [ ١٣ ] ( ضعيف ) (٤٤٣/١)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَخْطُبُ خُطْبَتَيْنِ كَانَ يَجْلِسُ إِذَا صَعِدَ الْمِنْبَرَ حَتَّى يَفْرُغُ أُرَاهُ الْمُؤَذِّنُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ ثُمَّ يَجْلِسُ وَلَا يَتَكَلَّمُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

1413. (13) [1/443-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ రోజు రెండు 'ఖు'త్బాలు ఇచ్చేవారు. మొదటిది ప్రవక్త (స) మెంబరుపై ఎక్కి కూర్చున్న తర్వాత ముఅ'జ్జి'న్ అజా'న్ ఇచ్చిన తర్వాత ప్రవక్త (స) నిలబడి 'ఖు'త్బా ఇచ్చి కూర్చొని ఏమీ మాట్లాడకుండా మళ్ళీ నిలబడిరెండవ'ఖు'త్బా ఇచ్చేవారు.[386](అబూ దావూద్)

---

అల్లాహ్ **ఆదేశం**: "ఖుదూ 'జీనతకుమ్ ఇన్‌ద కుల్లి మస్ జిదిన్" (అల్ అ'అరాఫ్, **7:31**) – అంటే నమా'జు మరియు ప్రార్థనా సమయాల్లో మంచి దుస్తులు ధరించి, అలంకార వస్తువులను ఉపయోగించటం, చక్కగా తయారవడం అభిలషణీయం. అలంకరణలో పగిడి అమామహ్ కూడా ఉన్నాయి. అమామహ్ ధరించటం ప్రవక్త (స) సాంప్రదాయం. కొన్ని బలహీనమైన 'హదీసు'ల్లో అమా మహ్ ధరించి చదివిన నమా'జు, అమామహ్ ధరించ కుండా చదవబడే 70 నమా'జుల కంటే ఉత్తమమైనదని ఉంది. ప్రవక్త (స) అమామహ్ 7 మూరలది ఉండెనని కొన్ని రివాయతులలో ఉంది.

384) వివరణ-1411: అంటే జుమ'అహ్ 'ఖు'త్బా సమయంలో ఎవరైనా మస్జిద్‌లోకి వచ్చి, అతను సున్నతులు చదవకుండా ఉంటే, 'ఖు'త్బా సమయంలో రెండురకా'తులు చదువుకోవచ్చని అనుమతించబడింది. ఇంకా చదవమని ఆదేశించబడింది కూడా. ఇబ్నె మాజహ్, తిర్మిజి', అబూ దావూద్ లలో, జాబిర్ (ర) కథనం, ఒకసారి సలీక్ 'గత్ఫానీ మస్జిద్‌లోకి వచ్చారు. అప్పుడు ప్రవక్త (స) 'ఖు'త్బా ఇస్తున్నారు. ప్రవక్త (స) అతన్ని 'నువ్వు, నమా'జు చదివావా' అని అడిగారు. దానికి అతను 'చదవలేదు' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) 'నిలబడి రెండు రకాతులు చదువుకో' అని అన్నారు. అల్లామా సింధీ, 'హనఫీ, ఇబ్నె మాజహ్ ఫుట్ నోట్ లో ఇలా పేర్కొన్నారు, అంటే 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు ఎవరైనా మస్జిద్ లోనికి వస్తే, రెండు రకాతులు చదువు కోవాలని ఈ 'హదీసు' ద్వారా తెలిసింది.

ఫత్హుల్ బారీ, మొదటి భాగంలో ఇలా ఉంది, ఇమామ్ అబూ ము'హమ్మద్ కథనం, ముస్లిమ్ ఉల్లేఖించిన జాబిర్ 'హదీసు' ద్వారా 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు ఎవరైనా వస్తే, రెండు రకాతులు చదువుకోవాలని తెలిసింది. ఇందులో విషయం స్పష్టంగా ఉంది. ఎటువంటి అనుమానాలకు, అపార్థాలకు తావులేదు. నవవీ కూడా ఇలాగే అన్నారు, ఇంకా ఈ 'హదీసు' ఏ పండితుడికైనా లభించి, దాన్ని ప్రామాణికమైనదిగా భావిస్తే, అతడు దానికి వ్యతిరేకంగా ఆచరించలేదు. ఇంకా దీనికి వ్యతి రేకంగా ఉన్న 'హదీసు' ప్రామాణిక మైనదికాదు. 'హదీసు' స్పష్టంగా ఉంటే ఖియాస్ చేయడం ధర్మంకాదు. జాబిర్ 'హదీసు' ప్రత్యేకత గలది. అధిక వివరాలకోసం ముతవ్వలాత్ చూడండి.

385) వివరణ-1412: అంటే ఇమామ్ వెంట ఒక్క రక'అత్ లభిస్తే, అతనికి సామూహిక నమా'జు పుణ్యం లభిస్తుంది. అయితే ఇమాము సలామ్ పలికిన తర్వాత మిగిలిన నమా'జును పూర్తిచేసుకోవాలి. ఇది నమా'జులన్నిటికీ వర్తిస్తుంది.

386) వివరణ-1413: జుమ'అహ్ రోజు ఇమాము జుమ'అహ్ 'ఖు'త్బా ఇవ్వడానికి మెంబరుపైకి వచ్చి కూర్చోవాలి. ఆ తరువాత ముఅ'జ్జి'న్ అజా'న్ ఇవ్వాలి.

١٤١٤ - [ ١٤ ] ( ضعيف ) (٤٤٣/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا اسْتَوَى عَلَى الْمِنْبَرِ اسْتَقْبَلْنَاهُ بِوُجُوْهِنَا. رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هٰذَا حَدِيْثٌ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ حَدِيْثِ مُحَمَّدِ بْنِ الْفَضْلِ وَهُوَ ضَعِيْفٌ ذَاهِبُ الْحَدِيْثِ .

1414. (14) [1/443-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం : ప్రవక్త (స) మెంబరుపై కూర్చున్న తరువాత మేము ఆయనకు అభి ముఖంగా ఆయన ముందు కూర్చునే వాళ్ళం. (తిర్మిజి' / ''ఈ 'హదీసు' మాకు ము'హమ్మద్ బిన్ ఫ'ద్ల్ ద్వారా చేరింది, అతను బలహీన ఉల్లేఖన కర్త,'' అని పేర్కొన్నారు.

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

١٤١٥ - [ ١٥ ] ( صحيح ) (٤٤٤/١)

عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَخْطُبُ قَائِمًا ثُمَّ يَجْلِسُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ قَائِمًا فَمَنْ نَبَّأَكَ أَنَّهُ كَانَ يَخْطُبُ جَالِسًا فَقَدْ كَذَبَ فَقَدْ وَاللهِ صَلَّيْتُ مَعَهُ أَكْثَرَ مِنْ أَلْفَيْ صَلَاةٍ. رَوَاهُ مُسْلِمٌ .

1415. (15) [1/444-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) నిలబడి జుమ'అ 'ఖు'త్బా ఇచ్చేవారు. ఆ తరువాత కొంతసేపు తర్వాత కూర్చొని, మళ్ళీ లేచి నిలబడి రెండవ 'ఖు'త్బా ఇచ్చే వారు. మీలో ఎవరైనా ప్రవక్త (స) కూర్చొని 'ఖు'త్బా ఇచ్చే వారని అంటే అతడు అసత్యం పలికాడు. రెండువేల నమా'జుల కంటే అధికంగా నేను ప్రవక్త (స) తో కలసి చదివాను.[387] (ముస్లిమ్)

١٤١٦ - [ ١٦ ] ( صحيح ) (٤٤٤/١)

وَعَنْ كَعْبِ بْنِ عُجْرَةَ: أَنَّهُ دَخَلَ الْمَسْجِدَ وَعَبْدُ الرَّحْمٰنِ بْنُ أُمِّ الْحَكَمِ يَخْطُبُ قَاعِدًا فَقَالَ: انْظُرُوْا إِلَى هٰذَا الْخَبِيْثِ يَخْطُبُ قَاعِدًا وَقَدْ قَالَ اللهُ تَعَالَى: (وَإِذَا رَأَوْا تِجَارَةً أَوْ لَهْوًا انْفَضُّوْا إِلَيْهَا وَتَرَكُوْكَ قَائِمًا-٦٢: ١١). رَوَاهُ مُسْلِمٌ.

1416. (16) [1/444-దృఢం]

క'అబ్ బిన్ 'ఉజ్రహ్ (ర) కథనం: అతను మస్జిద్‌లో ప్రవేశించారు. అప్పుడు 'అబ్దుర్ర'హ్మాన్ బిన్ ఉమ్ముల్ 'హకమ్ 'ఖు'త్బా కూర్చొని ఇస్తున్నారు. అది చూసి అతను ఈ నీచుడ్ని చూడండి, కూర్చొని 'ఖు'త్బా ఇస్తున్నాడు. కాని అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది: '' మరియు (ఓ ము'హమ్మద్!) వారు వ్యాపారాన్నిగానీ లేదా వినోద క్రీడను గానీ చూసి నప్పుడు, నిన్ను నిలబడివున్న స్థితిలోనే వదలిపెట్టి, దాని చుట్టు గుమి గూడుతారు.''[388] (అల్ జుమ'అహ్, **62:11**) (ముస్లిమ్)

١٤١٧ - [ ١٧ ] (صحيح ) (٤٤٤/١)

وَعَنْ عَمَارَةَ بْنِ رُوَيْبَةَ: أَنَّهُ رَأَى بِشْرَ بْنَ مَرْوَانَ عَلَى الْمِنْبَرِ رَافِعًا يَدَيْهِ فَقَالَ: قَبَّحَ اللهُ هَاتَيْنِ الْيَدَيْنِ لَقَدْ رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم مَا يَزِيْدُ عَلَى أَنْ يَقُوْلَ بِيَدِهِ هٰكَذَا وَأَشَارَ بِأُصْبَعِهِ الْمُسَبِّحَةِ. رَوَاهُ مُسْلِمٌ .

---

అజా'న్ పూర్తయిన తర్వాత ఇమాము నిలబడి 'ఖు'త్బా ఇవ్వాలి. కొంతసేపు తర్వాత కూర్చొని, మళ్ళీ లేచి నిలబడి రెండవ 'ఖు'త్బా ఇవ్వాలి. ప్రవక్త (స) రెండు 'ఖు'త్బాల మధ్య కూర్చున్నప్పుడు మాట్లాడేవారు కాదు. ఏ దు'ఆనూ చదివేవారు కాదు. అయితే ఇది దు'ఆ స్వీకరించబడే శుభసమయం కావచ్చు. ఆ సమయంలో దు'ఆ చేయవచ్చు. ఇందులో ఎటువంటి అభ్యంతరం లేదు.

387) వివరణ-1415: జాబిర్ బిన్ సమురహ్ ప్రవక్త (స) అను చరుల్లో ఒకరు. చాలాకాలం వరకు ప్రవక్త (స) వద్ద ఉన్నారు. జుమ'అహ్ మరియు ఇతర నమాజులు 2000 కంటే అధికంగా ప్రవక్త (స)తో కలసి చదివారు. అందువల్ల అతను ప్రవక్త (స) నిలబడి 'ఖు'త్బా ఇచ్చేవారని పేర్కొన్నారు. ఇది వాస్తవం.

388) వివరణ-1416: మదీనహ్ నగరం కరవు కాటకా లకు గురయింది. ఆహా'ర ధాన్యాల కొరత ఏర్పడింది. జుమ'అహ్ రోజు 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు సిరియా నుండి ఆహా'ర ధాన్యాల వ్యాపారుల బిడారాలు వచ్చాయి. మదీనహ్ నగర వీధుల్లో ఆహా'ర ధాన్యాలు వచ్చాయని కోలాహలం మొదలయ్యింది. ఆకలితో అల్లాడుతున్న ప్రజలు 'ఖు'త్బా వదలి ఆహా'ర ధాన్యాలు తీసుకోవడానికి వెళ్ళిపోయారు. కొంత మంది మాత్రమే కూర్చొని ఉన్నారు. అప్పుడు అల్లాహ్(త) వారిని ఖండిస్తూ ఈఆయతును అవతరింపజేశాడు. ఈ ఆయతులో అలా వదలి వెళ్ళకుండా ఉండవలసిందని బడింది. ఈ ఆయతులో ప్రవక్త (స) నిలబడి ఖుత్బా ఇస్తున్నట్టు సూచించబడింది. అంటే 'ఖు'త్బా నిలబడి ఇవ్వాలి. ఇమాము నిలబడి ఇవ్వనంతగా అనారోగ్యంగా ఉండి, 'ఖు'త్బా ఇచ్చే మరో వ్యక్తి లేనప్పుడు అత్యవసర పరిస్థితుల్లో కూర్చొని 'ఖు'త్బా ఇవ్వ వచ్చును – కూర్చొని నమా'జు చదివినట్టు.

1417. (17) [1/444-దృఢం]

'అమారహ్ బిన్ రువైబహ్ (ర) కథనం: అతను బిష్ర బిన్ మర్వాన్‌ను మెంబరుపై రెండుచేతులు ఎత్తటం చూసి, అల్లాహ్(త) రెండుచేతులను నాశనం చేయుగాక, ప్రవక్త (స) మెంబరుపై ఒక చేయి ఎత్తటం, ఒకవేలుతో సైగచేయడం నేను చూశాను.[389](ముస్లిమ్)

١٤١٨ - [ ١٨ ] ( ضعيف ) (٤٤٤/١)

وَعَنْ جَابِرٍ قَالَ:لَمَّا اسْتَوَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَوْمَ الْجُمُعَةِ عَلَى الْمِنْبَرِ قَالَ:"اجْلِسُوْا"فَسَمِعَ ذَلِكَ ابْنُ مَسْعُوْدٍ فَجَلَسَ

عَلَى بَابِ الْمَسْجِدِ فَرَآهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فقال: "تَعَالَ يَا عَبْدَ اللهِ بْنَ مَسْعُوْدٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1418. (18) [1/444-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ఒకసారి ప్రవక్త (స) జుమ'అహ్ రోజు నిశ్చింతగా మెంబరుపై కూర్చున్నారు. ప్రజలు నిల్చొని ఉండటం చూసి, ప్రవక్త (స) 'కూర్చోండి' అని అన్నారు. 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ ఆ పదాన్ని వినగానే మస్జిద్ తలుపు వద్ద కూర్చుండి పోయారు. ప్రవక్త (స) అతను మస్జిద్ తలుపు వద్ద కూర్చొని ఉండటం చూసి 'అబ్దుల్లాహ్! లోపలికిరా! అని అన్నారు.[390] (అబూ దావూద్)

١٤١٩ - [ ١٩ ] ( ضعيف ) (٤٤٥/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَدْرَكَ مِنَ الْجُمُعَةِ رَكْعَةً فَلْيَصِلْ إِلَيْهَا أُخْرَى وَمَنْ فَاتَتْهُ الرَّكْعَتَانِ فَلْيُصَلِّ أَرْبَعًا" .أَوْقَالَ: "الظُّهْرَ". رَوَاهُ الدَّارَقُطْنِيُّ .

1419. (19) [1/445-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ ఒక రకా'తు లభించిన వారు మరో రకాతు చదువుకోవాలి, జుమ'అహ్ 2 రకాతులు తప్పిన వారు 4 రకా'తులు చదువు కోవాలి అంటే "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి అని ప్రవచించారు.[391] (దారు ఖుతునీ)

=====

## ٤٦ - بَابُ صَلَاةِ الْخَوْفِ

## 46. భయాందోళనలలో నమా'జు

భయం అంటే అపాయం, ఆందోళన, శత్రువుల నుండి అపాయం ఉన్నప్పుడు, నమా'జు స్థితిలో వారు దాడి చేస్తారని భయం ఉన్నప్పుడు నమా'జు చదివే పద్ధతి ఏమిటంటే. ఇమాము ప్రజలను రెండు వర్గాలుగా చేయాలి. ఒక వర్గం ఇమాము వెనుక నిలబడాలి. మరో వర్గం శత్రువుల వైపు తిరిగి దాడిచేయకుండా చూస్తూఉంటారు. ఇమాము వెనుక ఉన్న బృందం ఒక రక'అతుచదివి, శత్రువులకు ఎదురొడ్డి నిలబడు తుంది. శత్రువులకు ఎదురుగా ఉన్న బృందం వచ్చి ఇమాముతో కలసి ఒకరకా'తు చదివి తిరిగి వెళ్ళి పోతుంది. ముందు వెళ్ళిన బృందం తిరిగి వచ్చి, తన మిగిలిన రెండవ రకాతు ఒంటరిగా చదువుకొని ఇమాముతో కలసి సలామ్ పలుకుతుంది. రెండవబృందం తిరిగి వచ్చి తమ ఒక రకాతును ఒంటరిగా పూర్తిచేసు కుంటుంది.

---

389) వివరణ-1417: అంటే బిష్ర్ బిన్ మర్వాన్ జుమ'అహ్ 'ఖు'త్బాఇస్తున్నాడు. రెండు చేతులను ఎత్తేవాడు. సామా న్యంగా కొందరు ఉపన్యాసకులు, ప్రసంగించే వారు చేతులు ఎత్తినట్టు అది చూసిన 'ఉమారహ్ బిష్ర బిన్ మర్వాన్‌ను శపించారు. ఎందుకంటే ప్రవక్త (స) 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు ఒక చేయి ఎత్తి చూపుడు వ్రేలుతో సైగచేసే వారు. అందువల్ల 'ఖు'త్బాఇచ్చే వారు. రెండు చేతులను ఎత్తరాదు.

390) వివరణ-1418: అంటే ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బా ఇవ్వటానికి మెంబరుపై కూర్చున్నారు. కొందరు అనవసరంగా నిలబడి ఉంటం గమనించి, 'కూర్చోండి' అని అన్నారు. ఇంతలో 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ మస్జిద్ లోపలికి వస్తున్నారు. మస్జిద్ ద్వారం వద్దకు చేరుకోగానే ప్రవక్త (స) కూర్చోండి అన్న పదం విని అక్కడే కూర్చుండి పోయారు. అది చూసి ప్రవక్త (స) 'నీవు లోపలికివచ్చి కూర్చో' అని అన్నారు. ఈ 'హదీసు' ద్వారా అనుచరులు ఎంతగా ప్రవక్త (స)కు విధేయత చూపేవారో తెలుస్తుంది. అదేవిధంగా 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు మధ్యలో ఇలా అనవచ్చు.

391) వివరణ-1419: జుమ'అహ్ నమా'జు తప్పిన వారు ''జుహ్ర్ నమా'జు చదువుకోవాలి. అయితే ప్రామాణిక అభిప్రాయం ఏమిటంటే, ఖఅదహ్ లేదా తషహ్హుద్ దొరికితే రెండు రకాతులు చదువుకోవాలి. సలామ్ పలికిన తరువాత వస్తే ''జుహ్ర్ నమా'జు చదువుకోవాలి. ఈ 'హదీసు' బలహీనమైనది.